TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్  సంపుటి :01  సంచిక : 143  గురువారం 16-01-2025  పేజీలు :06  వేల : 05/-

# తెలంగాణకు నీటి కేటాయింపుల విషయంలో బలమైన వాదనలు వినిపించాలి

- ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3ని పరిగణనలోకి తీసుకోవాలి
- గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో జల్‌శక్తి మంత్రి, ఏపీ ముఖ్యమంత్రికి లేఖలు
- పోలవరం ముంపుపై నిర్దేశిత సమయంలో ఐఐటీతో అధ్యయనం
- నీటి పారుదల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ఢిల్లీ:** తెలంగాణకు అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్- (కేడబ్ల్యూడీటీ- ) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా నీటి పంపకాలు రెండు రాష్ట్రాల మధ్య చేపట్టాలని సూచించిందని సీఎం తెలిపారు. కేడబ్ల్యూడీటీ- తదుపరి విధివిధానాలపై (ఫర్దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా అత్యున్నత న్యాయస్థానం ఎటువంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేప్టటడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు (జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ) తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలం ముంపు విషయంపై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.

# త్వరలో బూత్ స్థాయి నుంచి పార్టీ పునర్నిర్మాణం

- కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం
- నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలి
- ఫీడ్ బ్యాక్ తీసుకొని కష్టపడిన వారికి గుర్తింపునిస్తాం
- రెడ్ బుక్ ను మర్చిపోలేదు... తన పని చేసుకుపోతోంది
- చంద్రగిరి ముఖ్యనేతలు, కార్యకర్తల సమావేశంలో లోకేష్



**తిరుపతి/నారావారిపల్లె:** త్వరలో బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మాణం చేస్తాం, ఫిబ్రవరి నుంచి పార్టీని బలోపేతం చేసే పని ప్రారంభిస్తాం, పార్టీకోసం అధిక సమయం కేటాయిస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో ముఖ్యనాయకులు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... పార్టీ కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం అని అన్నారు. క్లస్టర్, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో అందరిలో మూమెంట్ రావాలి. పార్టీకోసం కొంత సమయం కేటాయించాలి. నా చుట్టూ తిరగడం వల్ల పదవులు రావు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయి. నాయకుల పనితీరుపై వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం. నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో బాధ్యతగా వ్యవహరించాలి. పార్టీలో సంస్కరణలు తేవాల్సి ఉంది. టర్మ్ లిమిట్స్ ఉండాలి, జాతీయ ప్రధాన కార్యదర్శిగా నేను 3వసారి కొనసాగుతున్నాను. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీలో వ్యవస్థాగతంగా మార్పులు రావాలి. పొలిట్ బ్యూరోలో ప్రతి రెండేళ్లకు ఒకసారి 30శాతం కొత్తవారు రావాలి. అప్పుడే పార్టీలో మూమెంట్ వస్తుంది. అహర్నిశలు పాటుపడ్డవారికే గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చాం. ఫీల్డ్ లో ఏం జరుగుతుందో ఎప్పటిప్పుడు తెలుసుకుంటాం. ప్రజల్లో మమేకమై సేవలం దిండి.1994 తర్వాత టిడిపి గెలవని నియోజకవర్గం చంద్రగిరి. ఈసారి భారీ మెజారిటీతో గెలిచాం. గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారు. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలను విజయవంతం చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి ఎన్నడూ లేనివిధంగా 164 సీట్లు ఇచ్చారు, మనం ఒళ్లు దగ్గరపెట్టుకొని పనిచేయాలి. ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారు. వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మనం సేవలందించాలి. అహంకారంగా మాట్లాడకూడదు, రెడ్ బుక్ ను నేను మర్చిపోలేదు. తనపని తాను చేసుకుపోతుంది. యువగళంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టారో నాకు తెలుసు. తప్పుచేసిన ఎవరినీ వదలే ప్రసక్తిలేదు. ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలామంది త్వరలో జైలుకు వెళ్తారు. అనవసరంగా కేసులు పెట్టడం మన విధానం కాదు. సోషల్ మీడియా చూసి మీరు కంగారుపడి నన్ను కంగారుపడొద్దు. తిరుపతి పార్లమెంటు పరిధిలో దొంగఓట్ల వ్యవహారాన్ని కూడా వదిలిపెట్టం. ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పార్టీ కేడర్ అంతా భాగస్వాములు కావాలి. చంద్రగిరి నియోజకవర్గంలో సభ్యత్వం మంచిగా చేశారు, కష్టపడ్డారు. దేశచరిత్రలో ఏ ప్రాంతీయ పార్టీ చేయనివిధంగా కోటి సభ్యత్వం చేశాం. జనవరి 1నుంచే కోటిమందికి ఇన్సూరెన్స్ అమలవుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే కాల్ సెంటర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. 5లక్షల బీమా ఇప్పించే బాధ్యత నాది. కార్యకర్తల పిల్లల భవిష్యత్తు గురించి అడుగుతున్నారు, ఇందుకోసం ఒక ప్రణాళిక రూపొందిస్తున్నాం. స్వయం ఉపాధిపై దృష్టిసారిస్తున్నాం. మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి మనం చేసింది చెప్పుకోవాల్సిన అవసరం ఉంది..అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ ను మనం ఒకేసారి వెయ్యి పెంచి 4వేలు చేశాం.

2లో

# కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయాభివృద్ధికి సహకరించండి

- రామగిరి కోట ను టూరిజం హబ్ గా మార్చండి..
- కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ కు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి



**'కాళేశ్వరం** మంథని రామగిరి'ని ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి.అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి కోటను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. 'దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయి. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిది (యముడు). ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నాం. ఇక్కడే 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అప్పుడు కోటి మందికి పైగా వచ్చే అవకాశముంది. సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీ ల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయొచ్చు. ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించాం. దీని అమలుకు కేంద్రం సహకరించాలి. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలి' అని విజ్ఞప్తి చేశారు. 'రామగిరి కోటకు సుమారు 1200 ఏళ్ల చరిత్ర ఉంది. రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉంది . రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయి. ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఇక్కడున్నాయి. ఈ కోటను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తున్నారు. స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ కోటను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి' అని కోరారు.

# నకిలీ మావోయిస్టుల అరెస్ట్..!

**షాద్ నగర్** లో నీ ఓ ప్రింటింగ్ ప్రెస్ లో లెటర్ ప్యాడ్ తయారీ.!నలుగురిపై కేసు నమోదు ముగ్గురి అరెస్ట్ రిమాండ్..!మూడు సెల్ ఫోన్లు 29 లెటర్ ప్యాడ్లు మోటర్ సైకిల్ స్వాధీనం.!గత నాలుగు రోజుల క్రితం మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పై తన స్వంత గ్రామంలో ఆయనపై కొందరు వ్యక్తులు మావోయిస్టు (సిపిఐ ) తెలంగాణ రాష్ట్ర సమితి పేరిట లేక విడుదల చేశారు జడ్చర్ల ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోవాలని తస్మాత్ జాగ్రత్త అంటూ లేఖ లో పేర్కొన్నారు కలకలం సృష్టించిన ఈ లేఖ పై రాజాపూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు పోలీసులు మహబూబ్నగర్ జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విచారణ చేపట్టిన పోలీసులు ఎట్టకెళ్ళకు అదే గ్రామానికి చెందిన నలుగురు నింధితులపై కేసు నమోదు చేసి ముగ్గురు షేక్ రఫీక్, కుమ్మరి భగవంత్, మహ్మద్ శా అలి, షేక్ తౌఫీక్, ల పై కేసు నమోదు చేసినా పోలీసులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు మరో నిందితుడి పరారీలో ఉన్నట్లు తెలిపారు అయితే మావోయిస్టు ల పేరిట రిలీజ్ చేసిన లెటర్ ప్యాడ్ మాత్రం షాద్ నగర్ పట్టణంలోని ఓ ప్రింటింగ్ ప్రెస్ లో ప్రింట్ చేశారని తెలిపారు పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది కేసును ఛేదించిన వారిలో జడ్చర్ల సీఐ నాగార్జున గౌడ్, ఎస్సై రవి బాలచంద్రుడు,రహీం వెంకట్ రాములు,సుదర్శన్,రాజేందర్,తదితరులకు మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ నగదు రివార్డ్ ను అందించారు.

# చైనాలో శ్రీలంక అధ్యక్షుడు పర్యటన



**చైనా:** శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకే చైనాలో నాలుగు రోజులు పర్యటన చేయనున్నారు. మంగళవారం చైనాకు చేరుకున్న దిస్సనాయకే బుధవారం చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌తో చర్చలు జరపనున్నారు. ఆ తర్వాత ఇరు పక్షాలు ఒప్పందాలపై సంతకం చేస్తాయని అధికారులు తెలిపారు. చైనాకు చేరుకున్న దిస్సనాయకేకు ఆ దేశ సైన్యం స్వాగతం పలికింది. కొలంబోలోని దిస్సనాయకే కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం, చైనా ఉప విదేశాంగ మంత్రి చెన్ జియాడోంగ్ దిస్సనాయకేను అధికారికంగా స్వాగతం పలికారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దిస్సనాయకే రెండవ విదేశీ పర్యటన ఇది. ద్వైపాక్షిక సంబంధాలను చర్చించడానికి దిస్సనాయకే బుధవారం జి జిన్‌పింగ్ ని కలుస్తారని, ఆ తర్వాత ఇరు పక్షాలు సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి ఒప్పందాలపై సంతకం చేస్తాయని శ్రీలంక అధికారులు తెలిపారు. ప్రధాన మంత్రి లి కియాంగ్, చైనా జాతీయ పీపుల్స్ కాంగ్రెస్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ జావో లెజీని కూడా దిస్సనాయకే కలవనున్నారు. ఈ పర్యటనలో దిస్సనాయకే అనేక కీలక కార్యక్రమాలలో పాల్గొననున్నారు. సాంకేతిక, వ్యవసాయ అభివృద్ధిపై దృష్టి సారించిన క్షేత్ర పర్యటనలు, అలాగే పేదరిక నిర్మూలనకు ఉద్దేశించిన చొరవలను చేపట్టనున్నారు. ఈ పర్యటనలో ఉన్నత స్థాయి వ్యాపార సమావేశాలు, చర్చలు కూడా ఉన్నాయని కొలంబోలోని అధ్యక్ష కార్యాలయం తెలిపింది. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా పర్యటన రెండు దేశాల మధ్య దీర్ఘకాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని శ్రీలంక విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీవల పేర్కొంది.

# హర్యానా బిజెపి చీఫ్‌పై గ్యాంగ్ రేప్ కేసు నమోదు

**కసౌలి:** హిమాచల్ ప్రదేశ్ కసౌలిలోని ఒక హోటల్‌లో ఒక మహిళపై సామూహిక అత్యాచారం చేశారని హర్యానా బిజెపి చీఫ్ మోహన్‌లాల్ బడోలి, గాయకుడు జై భగవాన్ అలియాస్ రాకీపై కేసు నమోదు అయింది. పోలీసులు ఈ ఇద్దరు వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. ఎఫ్ఐఆర్ కాపీ మంగళవారం సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. ఎఫ్ఐఆర్ ప్రకారం, స్నేహితురాలితో కలిసి కసౌలిలోని ఒక హోటల్‌లో బస చేస్తున్నప్పుడు బడోలి, రాకీలను కలిశానని పేర్కొన్నారు. నటిగా మారేందుకు అవకాశం ఇస్తానని, తను తీయబోయే మ్యూజిక్ ఆల్బంలో అవకాశం ఇస్తానని రాకీ తెలిపాడు. తనకు విస్తృతమైన రాజకీయ పరిచయాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగం ఇస్తానని బడోలి నమ్మబలికారని ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. ఈ క్రమంలో నిందితులు ఫిర్యాదుదారునికి బలవంతంగా మద్యం తాగించారని ఆరోపించారు. ఆమె నిరాకరించడంతో, వారు




ఆమెపై అత్యాచారం చేశారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. దీనిని ఫోటోలు, వీడియోలను కూడా తీసుకున్నారని, ఎవరికైనా చెబితే మహిళను చంపేస్తామని బెదిరించారని ఎఫ్ఐఆర్ లో జోడించారు. మహిళ ఫిర్యాదు ఆధారంగా నిందితులపై 376డి, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సోలన్ ఎస్పీ గౌరవ్ సింగ్ తెలిపారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని, విచారణ చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# కేరళ, తమిళనాడు తీరాలకు "కల్లక్కడల్" హెచ్చరిక

**న్యూఢిల్లీ:** కేరళ, తమిళనాడు తీర ప్రాంతాలకు "కల్లక్కడల్" హెచ్చరికలను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. జనవరి 15 రాత్రి ఈ రెండు రాష్ట్రాల్లో "కల్లక్కడల్" (అకస్మాత్తుగా దొంగలా వచ్చే సముద్రం అని అర్థం) అలలు సాధారణం కన్నా ఎక్కువ వేగంగా, ఎత్తుతో ఎగిసిపడుతుంటాయని తెలిపింది. మంగళవారం రాత్రి 11.30 గంటల వరకు ఈ ప్రాంతాల్లో 0.5 నుంచి 1.0 మీటర్ల ఎత్తు వరకు అలలు ఎగిసిపడే అవకాశం ఉందని, సముద్రం ఉప్పొంగే అవకాశం ఉందని ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ తెలిపింది. మత్స్యకారులతో పాటు తీర ప్రాంతా ప్రజలు ప్రమాదకర ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు మారాలని అధికారులు సూచించారు. తీర ప్రాంతంలోని చిన్న పడవలు, కంట్రీ బోట్లు సముద్రంలోకి వెళ్లవద్దని, ఫిషింగ్ బోట్లను తీరంలో సురక్షితంగా లంగరు వేసి ఉంచాలని అధికారులు సూచించారు.

# మూడు యుద్ధనౌకలను జాతికి అంకితమిచ్చిన మోడీ

**ముంబై:** ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీల్‌గిరి, ఐఎన్ఎస్ వాఘ్ శీర్ యుద్ధ నౌకలు భారత నౌకాదళం అమ్ముల పొదిలోకి చేరాయి. ఈ మూడు యుద్ధ నౌకలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇవాళ ముంబై నగరం వేదికగా జాతికి అంకితమిచ్చారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "ఇవి మూడు కూడా మేడిన్ ఇండియా యుద్ధనౌకలే. వీటిలో ఒకటి డెస్ట్రాయర్, మరొకటి ఫ్రిగేట్, ఇంకోటి సబ్ మెరైన్. ఇవన్నీ కలిపి ఒకేసారి ప్రారంభించడం ఇదే తొలిసారి. ఇప్పుడు నౌకాదళ శక్తిపరంగా భారత్ మరింత బలోపేతమైంది. గ్లోబల్ సౌత్‌లో నమ్మదగిన, బాధ్యతాయుత భాగస్వామిగా భారత్‌ను ప్రపంచ దేశాలు చూస్తున్నాయి. భారత్ సైనిక శక్తిని పెంచుకుంటున్నది కేవలం వికాసం కోసమే. అంతేతప్ప విస్తరణవాదం కోసం కాదు" అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. "సురక్షితమైన, వికాసశీలమైన ఇండో పసిఫిక్ ప్రాంతాన్ని




భారత్ కోరుకుంటోంది. ప్రపంచ భద్రత, ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కీలక భూమిక పోషించబోతోంది. సముద్ర మార్గాలను భద్రంగా ఉంచడంలో, వాటి మీదుగా వాణిజ్య రవాణాలు సురక్షితంగా జరిగేలా చేయడంలో భారత్ కీలక పాత్ర పోషించనుంది" అని ప్రధాని చెప్పారు. "భారత నౌకాదళం సముద్ర జలాల మీదుగా ఆయుధాలు, డ్రగ్స్ రవాణా జరగకుండా అడ్డుకుంటుంది. టెర్రరిజానికి ఊతం లభించకుండా చేస్తుంది. భారత్‌ను సురక్షిత స్థానంగా మారుస్తుంది" అని ఆయన తెలిపారు. "గత పదేళ్లలో దేశ సైన్యానికి 33 యుద్ధ నౌకలు, 7 జలాంతర్గాములను మేం అందుబాటులోకి తెచ్చాం" అని మోడీ వెల్లడించారు. అంతకుముందు ఎక్స్ వేదికగా మోడీ ఒక పోస్ట్ చేశారు. ఈ యుద్ధ నౌకలు అందుబాటులోకి రావడం వల్ల దేశ రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధి దిశగా ముందడుగు వేస్తోందన్నారు. యుద్ధ నౌకల నిర్మాణంలో భారత్ పట్టు సాధిస్తోందన్నారు.

# అధ్యక్షుడు యూన్ అరెస్టు

**సియోల్ :** దక్షిణ కొరియాలో సైనిక పాలన విధించిన కేసులో అభిశంసించబడిన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అరెస్టు అయ్యాడు. యూన్ ను అరెస్టు చేయడానికి వందలాది మంది దర్యాప్తు అధికారులు, పోలీసు అధికారులు బుధవారం అధ్యక్షుడి ప్రాంగణానికి చేరుకున్న కొన్ని గంటల తర్వాత ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు దక్షిణ కొరియా అవినీతి నిరోధక సంస్థ తెలిపింది. సైరన్‌లతో కూడిన నల్లటి ఎస్.యు.వి వాహనాలు పోలీసు ఎస్కార్ట్‌లతో అధ్యక్ష ప్రాంగణం నుండి బయలుదేరడం కనిపించాయని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. డిసెంబరు 3న విధించిన మార్షల్ లా డిక్రీపై ప్రశ్నించేందుకు హాజరు కావాల్సిందిగా అధికారులు పంపిన సమన్లను ఆయన ధిక్కరిస్తూ వచ్చారు. ఉన్నత స్థాయి అధికారుల అవినీతి దర్యాప్తు కార్యాలయం నుండి దర్యాప్తు అధికారులు అధ్యక్షుడి న్యాయవాదులతో చర్చలు జరిపారు. చర్చల తరువాత ఆయనను అరెస్టు చేయడానికి గంటల కొద్ది సమయం పట్టింది.

# ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదిరినట్లేనా..!

గాజాలో శాంతి స్థాపన కోసం ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం చర్చలు కొలిక్కి వస్తున్నట్లు సమాచారం. గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదలకు సంబంధించిన ప్రతిపాదనకు హమాస్ అంగీకరించినట్లు చర్చల్లో పాల్గొన్న ఇద్దరు అధికారులు తెలిపారు. ఒప్పందానికి అత్యంత చేరువలో ఉన్నట్లు మధ్యవర్తిత్వం వహిస్తున్న ఖతర్ సైతం తెలిపింది. చర్చల్లో పురోగతి ఉందని, సంబంధిత అంశాలు ఖరారు దశలో ఉన్నట్లు ఇజ్రాయెల్ వివరించింది. తుది ఆమోదం కోసం సంబంధిత ప్రణాళికను ఇజ్రాయెల్ క్యాబినెట్‌కు సమర్పించాల్సి ఉంటుందని ఓ అధికారి వెల్లడించారు. యుద్ధానికి తెరదించేలా ఇరుపక్షాల నడుమ శాంతి ఒప్పందాన్ని కుదిర్చేందుకు అమెరికా, ఈజిప్ట, ఖతర్‌లు ఏడాది కాలంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. చర్చల పరిస్థితుల్లో ప్రస్తుతం ఆకస్మిక మార్పు వచ్చిందని.. స్పష్టమైన ఒప్పంద ప్రతిపాదన ఒకటి తెరపైకి వచ్చిందని అధికారులు తెలిపారు.

# మోడీ, అమిత్ షా ఎఐ ఫోటోలు వాడిన ఆప్ పై ఎఫ్ఐఆర్ నమోదు


**న్యూఢిల్లీ:** ఎఐ ద్వారా రూపొందించబడిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ఫోటోలు, వీడియోలను పార్టీ అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేశారనే ఆరోపణలతో ఢిల్లీ పోలీసులు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఎఫ్ఐఆర్ వివరాలు ఇవ్వకుండానే నార్త్ అవెన్యూ పోలీస్ స్టేషన్‌లో సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో ప్రధానమంత్రి, హోంమంత్రికి సంబంధించిన కొన్ని అభ్యంతరకరమైన ఫోటోలు, వీడియోల గురించి తమకు ఫిర్యాదు అందిందని ఆ వర్గాలు తెలిపాయి. ఆరోపించిన వీడియోలను జనవరి 10, 13 తేదీల్లో ఆప్ పోస్ట్ చేసింది. ఆప్-డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన వీడియోలలో ఒకటి 90ల నాటి బాలీవుడ్ చిత్రం నుండి విలన్ల ముఖాలను బిజెపి



నాయకుల ముఖాలతో మార్చి, ఆడియోను ఢిల్లీ ఎన్నికలపై సంభాషణగా మార్చిన దృశ్యాన్ని చూపించిందని ఒక అధికారి తెలిపారు. ఫిర్యాదును విశ్లేషించిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయబడిందని, దర్యాప్తు ప్రారంభించబడిందని అధికారి తెలిపారు. ఈ పరిణామంపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందిస్తూ, ఎన్నికలు దగ్గర పడుతున్నప్పుడు ఇది బిజెపికి సర్వసాధారణమని పేర్కొంది. ప్రజలకు సంబంధించిన నిజమైన సమస్యల నుండి దృష్టిని మళ్లించడానికి తప్పుడు కేసులు నమోదు చేయబడుతున్నాయని ఆరోపించింది. దీని తరువాత రాజకీయ కక్షతో ముఖ్యమంత్రి అతిషి, మనీష్ సిసోడియాలను అరెస్టు చేసే అవకాశం ఉందని, వారిని లక్ష్యంగా చేసుకునే వారిపై సోదాలు చేసే అవకాశం ఉందని ఆప్ ప్రకటన ఆరోపించింది. "అయితే, ఓటర్ల జాబితాలను తారుమారు చేయడం, నకిలీ ఎంట్రీలను జోడించడం, నిజమైన ఓటర్లను తొలగించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో స్పష్టంగా పాల్గొన్న బిజెపి నాయకులపై, ఓట్లను కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆప్ ఆరోపించింది.

# మోహన్ భాగవత్ వ్యాఖ్యలపై రాహుల్ ఫైర్

**న్యూఢిల్లీ:** దేశాన్ని ఐక్యంగా నిలిపే శక్తి కాంగ్రెస్ పార్టీదేనని, దేశం విడిపోతుందనేదే అంటే కాంగ్రెస్ మాత్రమే ఆపగలిగేదని రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలోని కొత్త ఆఫీసు ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. భాగవత్ "రామ మందిర ప్రతిష్ఠాపన రోజే నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది" అని పేర్కొన్న నేపథ్యంలో రాహుల్ గాంధీ మండిపడుతూ.. స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన చరిత్రను కించపరిచేలా భాగవత్ వ్యాఖ్యలు చేసినట్లు అన్నారు. ఆయన జాతీయ జెండాకు నమస్కరించని వ్యక్తులు, దేశం గురించి మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం 1947లో రాలేదని, రామ్ మందిర్ నిర్మాణం జరిగినప్పుడే వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అనడంపై రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో రెండు భావజాలాలు ఉన్నాయి. అందులో ఒకటి రాజ్యాంగబద్ధమైన భావజాలం కాంగ్రెస్ పార్టీది. మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలం. మా భావజాలంలో పెద్ద, చిన్న కులాలు, తరతమ బేధాలు ఉండవు.



రాజ్యాంగంలో అదే రాసి ఉంది. ఆర్ఎస్ఎస్ లో పూర్తిగా కేంద్రీకృతమైన విధానాలు, నిర్ణయాలు ఉంటాయి. మోహన్ భగవత్ రాజ్యాంగం చెల్లుబాటు కాదని చెబుతున్నారు. బ్రిటీష్ వారి మీద జరిగిన పోరాటాన్ని గుర్తించడం లేదు. వారికి త్రివర్ణ పతాకంపై గౌరవం లేదు. వారికి రాజ్యాంగ విలువలపై నమ్మకం లేదంటూ రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అధి కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ భావజాలం ఇవాల్టిదో నిన్నటిదో కాదు. వేల సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని వ్యతిరేకిస్తూ వేల ఏళ్లుగా మా ఐడియాలజీ కొనసాగుతూ వచ్చింది. గురునానక్, గౌతమ బుద్ధుడు, కృష్ణుడు.. వీళ్లంతా ఆర్ఎస్ఎస్ ఐడియాలజీనా.. అంటూ రాహుల్ ప్రశ్నించారు. ఈ కొత్త భవనం కాంగ్రెస్ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ భవనంలో ఉన్న అందరూ ఆ భావజాలాన్ని కాపాడేవారే. వీరెవరూ బీజేపీకి లొంగిపోయేవారు కాదు. ఈ భవనం బయట మిలియన్ల కొద్దీ ప్రజలు మన భావజాలానికి మద్దతుగా ఉన్నారు. ఈ భావజాలం దేశం నలుమూలలకు మరింతగా విస్తరించాలని రాహుల్ గాంధీ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఏఐసీసీ కొత్త కార్యాలయం ప్రారంభం

**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి సంబంధించిన కొత్త భవనాన్ని సోనియా గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నాయకులు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యాలయానికి 'ఇందిరాగాంధీ భవన్' అని పేరు పెట్టారు. ఇది కాంగ్రెస్ పార్టీకి గౌరవంగా కనిపిస్తుంది. ఇందిరాగాంధీ భవన్ 1978 నుంచి అక్బర్ రోడ్డులో ఉన్న కాంగ్రెస్ కార్యాలయానికి భిన్నంగా, కోట్లా రోడ్డులో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించారు. ఈ భవనంలో ఆరు అంతస్తులు ఉండి, రాజకీయ కార్యకలాపాలకు అవసరమైన అన్ని ఆధునిక సౌకర్యాలు ఉన్నాయి. దీనివల్ల పార్టీ కార్యాచరణకు మరింత సమర్థత మరియు సౌలభ్యం లభించనుంది. ఇది కాంగ్రెస్ పార్టీకి ఒక మైలురాయిగా చెప్పవచ్చు. ఎందుకంటే ఇది కాంగ్రెస్ అఖిల భారత కార్యాలయానికి కొత్త ఉత్సాహాన్ని అందిస్తుంది. కొత్త కార్యాలయం ప్రారంభం, కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా మరింత శక్తివంతమైన నాయకత్వాన్ని అందిస్తుంది. ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం.. కాంగ్రెస్ పార్టీకి తిరిగి పుంజుకోవడం కోసం కీలకమైన దశగా భావిస్తున్నారు. ఇక్కడి నుండి జాతీయ, రాష్ట్ర స్థాయి వ్యూహాలను అభివృద్ధి చేయడం, ప్రణాళికలు అమలు చేయడం కొనసాగుతుంది. ఈ కొత్త కార్యాలయం ప్రారంభం, పార్టీ నాయకత్వానికి కొత్త ఆలోచనలకు, దృష్టికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ఇందిరాగాంధీ భవన్ పేరుతో ఈ కొత్త భవనం కాంగ్రెస్ పార్టీ యొక్క సంప్రదాయాలను, ఆధునికతను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరికీ ప్రేరణ ఇచ్చే మార్గంగా ఉంది.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు.. ఓటర్లు ఎటువైపు...?

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రాజకీయ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఎన్నికలకు అన్ని పార్టీలు ముమ్మరంగా సిద్ధమవుతున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం తారాస్థాయికి చేరుకుంది. సమాజంలోని అన్ని వర్గాలను తమవైపు తిప్పుకునేందుకు అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పేద ప్రజల ఓట్లను కూడా తమకు అనుకూలంగా మలుచుకునేందుకు పార్టీలు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాయి. ఈ విభాగం ఢిల్లీలో పెద్ద ఓటు బ్యాంకుగా ఉంది. ఈ ఓట్లను సాధించేందుకు బీజేపీ, కాంగ్రెస్, ఆప్‌లు తమ శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'స్లమ్ హెడ్ కాన్ఫరెన్స్' కార్యక్రమాన్ని బీజేపీ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అమిత్ షా మురికివాడలకు సంబంధించి పలు వాగ్దానాలు చేశారు. గత 10 సంవత్సరాలలో ఆప్ పార్టీకి పెద్ద సంఖ్యలో మురికివాడల ఓటర్ల ఓట్లు లభిస్తున్నాయి.




2014 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు ఈ విభాగం నుంచి పెద్ద ఎత్తున ఓట్లు వచ్చాయి. ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో దీనిని సాధించేందుకు బీజేపీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఆప్ నిర్వహిస్తున్న ఉచిత విద్యుత్, నీరు, మొహల్లా క్లినిక్‌ల వంటి కార్యక్రమాల కారణంగా ఈ ఓటర్లు పార్టీతో ముడిపడి ఉన్నట్లు తెలుస్తోంది. ఈసారి ఆప్– బిజెపి మధ్య బలమైన పోటీ ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ కాంగ్రెస్ కూడా బలహీనపడిన స్థానాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తోంది. ఢిల్లీ గురించి చెప్పాలంటే.. ఇక్కడ మొత్తం 750 మురికివాడలు ఉన్నాయి. ఈ మురికివాడల్లో దాదాపు 3 లక్షల కుటుంబాలు నివసిస్తున్నాయి. ఢిల్లీ ప్రభుత్వ గణాంకాల ప్రకారం వీటిలో నివసించే వారి సంఖ్య దాదాపు 20 లక్షలు. ఢిల్లీలో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 1.5 కోట్లు. వీరిలో 10% జనాభా మురికివాడల ఓటర్లు. ఢిల్లీలోని 20 అసెంబ్లీ స్థానాల్లో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ భారీ సంఖ్యను చూసి పెద్ద పెద్ద పార్టీలన్నీ తమవైపుకు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాయి. ఢిల్లీలో మొత్తం 70 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 5వ తేదీన ఈ 70 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# జైలర్ 2 మొదలెట్టకుండానే సంచలనం

ఏదైనా పెద్ద సినిమా షూటింగ్ మధ్యలోనో లేదా పూర్తయ్యాకనో టీజర్ లేదా గ్లింప్స్ వదలడం సహజం. కానీ అసలు సెట్స్ పైకి వెళ్లకుండానే నాలుగు నిమిషాల వీడియోని రిలీజ్ చేయడం జైలర్ 2 కే సాధ్యమయ్యింది. మొన్నటి ఏడాది విడుదలై తమిళంతో పాటు తెలుగులోనూ సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ గా నిలిచిన జైలర్ కొనసాగింపుకు రంగం సిద్ధమయ్యింది.నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో అనిరుద్ రవిచందర్ సంగీతం సమకూరుస్తుండగా రిటైర్డ్ పోలీస్ గా ముత్తువేల్ పాండియన్ చేయబోయే విధ్వంసాలు ఈసారి నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతున్నాయి. దానికి శాంపిల్ గానే అనౌన్స్ మెంట్ టీజర్ వదిలారు.నెల్సన్, అనిరుద్ ఎలెక్ట్రిక్ మెడిటేషన్ లో ఉండగా తలుపులు బద్దలు కొట్టుకుని గుండాలు రావడం, వెనుకే రజనీకాంత్ వాళ్ళను తుపాకీ, కత్తితో ఊచకోత కోస్తూ రావడం మాములు వయొలెంట్ గా లేదు. తర్వాత బయటికి వచ్చాక మిలటరీ వార్ ట్యాంక్స్ తో వందల కొద్దీ గూండాలు మెషీన్ గన్లు గురి పెడితే అవన్నీ గాల్లో పేలిపోయి స్టైలిష్ గా రజని వాటి ముందు నుంచి నడుచుకుంటూ రావడం మాములు ఎలివేషన్ ఇవ్వలేదు.యధావిధిగా అనిరుద్ సిగ్నేచర్ బీజీఎమ్ దాని స్థాయిని ఇంకాస్త పెంచింది. ఇంకా చిత్రీకరణ మొదలుకాలేదు కాబట్టి క్యాస్టింగ్ తదితర వివరాలు ఏవి వెల్లడించలేదు. చెన్నై టాక్ ప్రకారం జైలర్ 2 కొనసాగింపు మొదటి భాగం క్లైమాక్స్ నుంచే ఉంటుంది. కొడుకు పాత్ర, విలన్ తప్ప మిగిలిన అందరూ జీవించే ఉన్నారు కనక వాళ్ళను కొనసాగిస్తూనే కొత్త గ్యాంగ్ ని సెట్ చేయబోతున్నారు. మనవడు, కోడలు, భార్యతో పాటు ఫ్యామిలీకి సంబంధించిన మరో ట్విస్టు జోడించారని అంటున్నారు. ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ కూలి పూర్తి చేసే పనిలో ఉన్న రజని ఈ వేసవిలోగా ఫ్రీ అవుతారు. వెంటనే జైలర్ 2 స్టార్టవుతుంది. 2026 సంక్రాంతి లేదా ఆపై వేసవి విడుదలని టార్గెట్ గా పెట్టుకున్నారు. బాహుబలి 2, కెజిఎఫ్ 2, పుష్ప 2 తరహాలో జైలర్ 2 సంచలనమవుతుందనే అంచనాలు భారీగా ఉన్నాయి.



# దేశ భద్రత, శాంతిని పెంపొందించడంలో భారత సైన్యం కీలక పాత్ర పోషించింది

77వ ఆర్మీ డే వేడుకల సందర్భంగా దేశ భద్రత, దేశంలో శాంతిని పెంపొందించడంలో భారత సైన్యం కీలక పాత్ర పోషించిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. దేశం యొక్క పురోగతి , శ్రేయస్సు కోసం సైన్యం యొక్క అమూల్యమైన సహకారాన్ని రాష్ట్రపతి హైలైట్ చేశారు, వారి ప్రయత్నాలు సురక్షితమైన , శాంతియుత వాతావరణాన్ని సృష్టించాయని పేర్కొన్నారు. ఆర్మీ డే, ప్రతి సంవత్సరం జనవరి 15 న జరుపుకుంటారు, ఇది భారత సైన్యం యొక్క పునాదిని సూచిస్తుంది, భారతదేశ సైనిక స్వాతంత్ర్యానికి ప్రతీక. ఇది 1949లో భారత చివరి బ్రిటీష్ ఆర్మీ చీఫ్ జనరల్ సర్ ఫ్రాన్సిస్ బుట్చేర్, ఫీల్డ్ మార్షల్ కోదండర మాడప్ప కరియప్పకు ఆదేశాన్ని అప్పగించిన చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేస్తుంది. భారతదేశ సరిహద్దులను రక్షించడంలో సైన్యం ధైర్యాన్ని , వృత్తి నైపుణ్యాన్ని గుర్తిస్తూ, రాష్ట్రపతి ఒక ప్రకటనలో ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. "ధైర్యవంతులైన ఆర్మీ సిబ్బంది మన సరిహద్దులను రక్షించడంలో అసాధారణ ధైర్యాన్ని , వృత్తి నైపుణ్యం యొక్క ఉన్నత ప్రమాణాలను నిలకడగా ప్రదర్శించారు. భారత సైన్యం తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటుంది , ఉగ్రవాదాన్ని అరికట్టడంలో కీలకపాత్ర పోషిస్తోంది" అని ప్రకటన చదవబడింది. "దేశ సేవలో తమ ప్రాణాలను త్యాగం చేసిన ధైర్యవంతులకు కృతజ్ఞతతో కూడిన దేశం నివాళులు అర్పిస్తుంది. దేశం వారికి , వారి కుటుంబాలకు రుణపడి ఉంటుంది. భారత సైన్యం తన అన్ని ప్రయత్నాలలో విజయాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను , దాని ధీర సైనికులకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను, అనుభవజ్ఞులు , వారి కుటుంబాలు," అది జోడించబడింది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఈ సందర్భంగా భారత సైన్యం యొక్క "అత్యంత ధైర్యసాహసాలు, పరాక్రమం , నిస్వార్థ సేవ" పట్ల తన ప్రశంసలను వ్యక్తం చేశారు. జాతీయ భద్రత , సమగ్రతకు వారు చేసిన అమూల్యమైన సహకారాన్ని గౌరవించే అవకాశాన్ని ఆర్మీ దినోత్సవం కల్పిస్తుందని పేర్కొంటూ సైనికులు, అధికారులు , వారి కుటుంబ సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# సంక్రాంతికి కాసుల కళ

ఒకే నిర్మాణ సంస్థ నుంచి రెండు పెద్ద సినిమాలు ఒకేసారి విడుదల కావడమనే సంప్రదాయం 2023లో మైత్రి సంస్థ విజయవంతంగా అమలు చేసింది కానీ ఈసారి దిల్ రాజు అలాంటి రిస్క్ చేస్తారా అనే అనుమానం నెల రోజుల ముందు వరకు ఉండేది. ఎందుకంటే గేమ్ ఛేంజర్ ప్యాన్ ఇండియా మూవీ. పైగా మూడేళ్లు నిర్మాణంలో ఉంది. ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ సోలో బొమ్మ. శంకర్ టాలీవుడ్ డెబ్యూ. సో సంక్రాంతికి వస్తున్నాం దానితో సమాంతరంగా రిలీజ్ చేయాలా వద్దానే సందిగ్ధం కొన్నిరోజులు దిల్ రాజు టీమ్ ని వెంటాడిన మాట వాస్తవం. చివరికి టైటిల్ లోనే పట్టుదల చూపించిన అనిల్ రావిపూడి మాటే నెగ్గింది. కట్ చేస్తే సంక్రాంతికి వస్తున్నాం ఓపెనింగ్స్ తోనే దుమ్ము దులిపేసింది. ఏదో పర్వాలేదనే టాక్ వచ్చినా చాలనుకుంటే ఏకంగా బ్లాక్ బస్టర్ రిపోర్ట్స్ తో ఏబీసీ తేడా లేకుండా అన్ని సెంటర్లలో వసూళ్ల జాతర మొదలుపెట్టింది. మూడు రోజుల క్రితం వచ్చిన డాకు మహారాజ్ కు దక్కిన మాస్ మద్దతు ఒక్కసారిగా వెంకటేష్ వైపు షిఫ్ట్ అయిపోయింది.ఫ్యామిలీస్ తండోపతండాలుగా సంక్రాంతికి వస్తున్నాంకి టికెట్లు తెంపుతున్నారు. తక్కువ స్క్రీన్లు ఉండే కేంద్రాల్లో దీని ఓవర్ ఫ్లోస్ పోటీ సినిమాలను హౌస్ ఫుల్ చేయడం అతిశయోక్తి కాదు. ఇదంతా ఊహించే అనిల్ రావిపూడి ఎలాగైనా పండక్కే రావాలని పంతం పూనాడు.దీంతో గేమ్ ఛేంజర్ ఫలితం పట్ల దిగాలుగా అనిపించిన దిల్ రాజు టీమ్ లో ఒక్కసారిగా రెట్టింపు జోష్ వచ్చింది. సాయంత్రానికే పటాసులు పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. యునానిమస్ రిపోర్ట్స్ చూసి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. షోలకు పెరుగుతున్న డిమాండ్ చూసి ఎలా సర్దుబాటు చేయాలో అర్థం కాక సంతోషంలో మునిగి తేలుతున్నారు. ఈ దూకుడు ఎన్ని రోజులు ఉంటుందో ఇప్పుడే అంచనాకు రాలేం. పుష్ప 2 నెలకు పైగానే అదరగొట్టింది. దగ్గరలోనే కొత్త రిలీజులు లేకపోవడం సంక్రాంతికి వస్తున్నాంకు ఖచ్చితంగా పెద్ద ప్రయోజనం కలిగించనుంది. ఎంతనేది వేచి చూడాలి.



# 'సంతాన ప్రాప్తిరస్తు' నుంచి స్పెషల్ పోస్టర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆయన మెగాస్టార్ చిరంజీవి నటించిన తెలంగాణ ప్రభుత్వ యాంటీ డ్రగ్ యాడ్ ను రూపొందించి ప్రశంసలు అందుకున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. ఈ రోజు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో హీరో విక్రాంత్,హీరోయిన్ చాందినీ ఆకట్టుకుంటున్నారు. పోస్టర్ లో ప్రెగ్నెన్సీ కిట్ ఉండటం ఆసక్తికరంగా ఉంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



# తెలంగాణ సాహిత్య సదస్సు పురస్కార

## సన్మానం అందుకున్న వెంకట్

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) జనవరి 14 :** నిర్మల్ నగరానికి చెందిన ప్రముఖ పద్యకవి,సంస్కృతభాషా ప్రచార సమితి, ఆదిలాబాదు, నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు బి. వెంకట్ కామారెడ్డి జిల్లా చారిత్రకక్షేత్రం దోమకొండకోట సంస్థానములో దోమకొండ ఫోర్ట్ అండ్ విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యములో 12 వ తేదీ రాత్రి 11 గంటల వరకు జరిగిన సాహిత్య సదస్సులో దోమకొండ వంశస్తులు, కోట యజమాని,అనిల్ కామినేని, దోమకొండ కోట మేనేజర్, సదస్సు నిర్వాహకులు బాబ్జిజ్వాలాది, ప్రముఖకవుల చేతులమీదుగా తెలంగాణ సాహిత్య సమాలోచన సదస్సు పురస్కార సన్మానమును అందుకున్నారు. హైదరాబాదు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య



వెలుదండ నిత్యానందరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆచార్య సంగనభట్ల నర్సయ్య, తెలంగాణ విశ్వవిద్యాలయం కళలు పీఠాధిపతి ఆచార్య కరిమిండ్ల లావణ్య,పద్మభూషణ్ డా కె ఇ. వరప్రసాద రెడ్డి లు వెంకట్ చేసిన దోమకొండ చరిత్ర ఉపన్యాసమునకు, స్వీయ పద్యపఠనమునకు అభినందించారు. తెలంగాణసాహిత్యసేవ, భాష , వ్యాకరణం, అలంకారాలు, ఛందస్సు, ప్రబంధాలు, గ్రామీణ సంస్కృతి, కావ్యాలు, గేయాలు, పొడుపు కథలు, సామెతలు, ఇతిహాసం, పౌరాణిక కథలు, తదితర సాహిత్య పరమైన చర్చల్లో వెంకట్ పాల్గొన్నారు. మల్లినాథసూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పబ్బవిజయశ్రీ, ముల్కస్రవంతి, శర్వాణి పాతూరి, వడ్ల వెంకటేశ్ లతోపాటు 18మంది ప్రముఖ కవులు కవితాగానం చేశారు.

# మోమినాపూర్ గ్రామంలో ఘనంగా

## సంక్రాంతి ఉత్సవాలు

**మద్దూర్ (మన వెలుగు) జనవరి 14 :** మోమీనాపూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు జరిగాయి. ఈ సంక్రాంతి ఉత్సవాల్లో యువకులు గ్రామ పెద్దలు ఎడ్లబండ్లతో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం గ్రామ పెద్దలు ప్రజలు మాట్లాడుతూ ఈ తరం యువకులు కూడా ఇలా బండ్లతో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని వ్యక్తం చేస్తున్నారు యువకులు కూడా మాకు ఎడ్లబండ్లతో ఇలా ఊరేగింపడం చాలా ఆనందంగా ఉందని చెబుతున్నారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మన్నెంకొండ జాతరకు



వెళ్లి మొదటిగా ఊరికి తిరిగి వచ్చిన వారికి అర్ధతులం బంగారం సన్మానించబడుతుందని యువకులు హర్షం వ్యక్తం చేశారు.

# మహా కుంభమేళ..ఉత్తర ప్రదేశ్ లో

## భక్తుల ఘన సంఘటన

**బాసర (మన వెలుగు) జనవరి 14 :**ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో ఈ సంవత్సరం మహా కుంభమేళ రెండవ రోజుకు చేరుకుంది. భక్తుల కోసం గంగా, యమునా, సరస్వతి నదుల పవిత్ర సంగమంలో లక్షల మంది భక్తులు పుష్కర స్నానాలు చేశారు. ఈ 45 రోజుల మహా ఆధ్యాత్మిక వేడుక ప్రపంచ వ్యాప్తంగా భక్తులను ఆకర్షిస్తోంది. దేశ, విదేశాల నుంచి తరలివస్తున్న భక్తులు, సాధ్వీలు, పిఠాధిపతులు, సాధువులు కలిసి ఈ సంధ్యా వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నారు.నిర్మల్ జిల్లా బాసర శ్రీ కేదారేశ్వర ఆశ్రమం నిర్వహకులు మంగి. రాములు మహారాజ్ ఆధ్వర్యంలో, మాజీ సర్పంచ్ సతీశ్వర్ రావు, ప్రజా సామాజిక సేవా సంస్థ నిర్వాహకుడు ప్యాట్ల సుఖేష్ రావు భక్తులకు ఉచితంగా అల్పాహారం, అన్న ప్రసాదం అందజేస్తున్నారు. కుంభమేళను సందర్శించే స్వర్ణ రథాలపై వచ్చిన నాగ సాధువులు, అఘోరాలు పెద్ద పూజలతో స్వాగతించబడ్డారు.ప్రభుత్వ అంచనా ప్రకారం, భక్తుల రద్దీ మరియు



భద్రత దృష్ట్యా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనే భక్తులకు సౌకర్యాలు మరియు భద్రత నిమిత్తం అన్ని సర్వీసులు అందిస్తున్నాయి.

# యువకుల్లో ఉత్తేజాన్ని నింపుతున్న క్రికెట్ టోర్నిలు

### - కబడ్డీ టోర్నిలు కూడ పెడితే బాగుండని మనవెలుగుతో యువత మనసులో మాట

**ముధోల్ (మనవెలుగు) జనవరి 15 :** ముధోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు యువత నూతన ఉత్తేజంతో పాల్గొంటున్నారు. ఇదే సందర్భంలో కబడ్డీ పోటీలు కూడా నిర్వహిస్తే బాగుండునని యువత మనవెలుగు మీడియాతో తమ మనసులో మాటను పంచుకుంది. కబడ్డీ పోటీలు నిర్వహించడం వల్ల పక్క రాష్ట్రాల నుంచి కూడా పోటీదారులు వచ్చే అవకాశం ఉందని వారి అభిప్రాయాన్ని తెలియజేసారు.ఒకే ఆట పై మక్కువ ఎక్కువ యువతకు ఉండదని తమ ఆంతర్యం కూడా అర్థం చేసుకోవాలని కోరారు.



# గాయపడ్డవారిని ఆస్పత్రిలో చేరిస్తే 25 వేల రివార్డు

**ముధోల్ (మన వెలుగు) జనవరి14 :** రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులను గోల్డెన్ అవర్లో ఆస్పత్రికి చేర్చే ఉత్తమ పౌరులకు (గుడ్ సమరిటన్స్) కేంద్ర ప్రభుత్వం అందించే రివార్డు మొత్తాన్ని పెంచనుంది. ప్రస్తుతం అందించే రూ. 5 వేలు రివార్డును రూ. 25 వేలకు పెంచుతామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. గోల్డెన్ అవర్ అంటే రోడ్డు ప్రమాదం జరిగిన తర్వాత మొదటి గంట, ఇది బాధితులను ప్రాణాపాయం నుంచి కాపాడటానికి అత్యంత కీలకం.గోల్డెన్ అవర్లో చికిత్స పొందితే బాధితులు త్వరగా కోలుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కానీ, కేసులు, పోలీసులు, ఇతర భయాల కారణంగా చాలామంది గాయపడిన వారిని ఆస్పత్రులకు తీసుకెళ్లడం దూరంగా ఉంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించడంలో భాగంగా, ప్రభుత్వం గుడ్ సమరిటన్ స్కీమ్ను మరింత ప్రభావవంతంగా మార్చేందుకు ఈ కీలక నిర్ణయం తీసుకుంది.ఈ మార్పు వల్ల ప్రజల భయం తగ్గి, వారు బాధితులను ఆస్పత్రులకు చేర్చడంలో ముందుకు వస్తారని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**కరీంనగర్ (మన వెలుగు) జనవరి 14 :** కరీంనగర్ లో అభివృద్ధి పథకాలపై అధికార యంత్రాంగం నిర్వహిస్తున్న సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తోటి ఎమ్మెల్యే సంజయ్ పై దౌర్జన్యం చేస్తూ నిండు సభలో అగౌరవ పరుస్తూ చేతులతో నెట్టివేస్తూ దాడి చేసే ప్రయత్నం చేశారు. ఇట్టి విషయంపై కరీంనగర్ లో ఎమ్మెల్యే సంజయ్ పిఏ గ్రంథాలయ చైర్మన్ కరీంనగర్ ఫిర్యాదు ఎమ్మెల్యే సంజయ్ స్వయంగా స్పీకర్ కు ఫిర్యాదు చేయడంతో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాదులో కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడంపై బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు మరియు.నాయకులు ప్రభుత్వపై అరెస్టుకు నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందంటూ ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణరావు పత్రిక ప్రకటన విడుదల చేయడంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ములుగుజిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావును మంగళవారం ఉదయం 6గంటలకు వారి నివాస గృహంలో అదుపులోకి తీసుకొని ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.వారితో పాటు ఇతర బిఆర్ఎస్ నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు,మహమ్మద్ వలీ బాబా,తాడూరి రఘు,భాసా పుల్లయ్య,చిప్ప నాగరాజు,మెరుగు వెంకటేశ్వర్లు,మహమ్మద్ ముస్తఫా,భాసా శేషు,దన్నపునేని కిరణ్ కుమార్ రావు,ఆకునూరి యశ్వంత్ భూక్య నరేష్ తుమ్మ మల్లారెడ్డిలను ముందస్తు చర్యల్లో భాగంగా అరెస్టు చేయడం జరిగింది. వారి స్వంత పూచికత్తుపై తిరిగి ఇంటికి పంపించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తాజుద్దీన్,సివిల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు

# హోరా హోరిగా సాగుతున్న క్రికెట్ పోటీలు

**ముధోల్ (మన వెలుగు) జనవరి 14 :** మీడియా ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కి విశేష స్పందన వస్తుంది.రెండవ రోజుకు గాను ఇరవై జట్లకు పైగా పోటీ పడటం యువకుల్లో ఆనందాన్ని రేకేత్తిస్తుంది. నిన్న జరిగిన పోటీలో ఎనిమిది జట్లు పాల్గొనగా ఈ రోజు అనగా బుధవారం నాలుగు జట్ల మధ్య పోటీ హోరాహోరిగా సాగింది. అష్ట జట్టు మరియు విట్టొలి జట్టు మధ్య జరిగిన పోటీలో మ్యాచ్ డ్రా కావడంతో సూపర్ ఓవర్ లో అష్ట జట్టు ఓటమి పాలయింది.అజాద్ మరియు ధర్మబాద్(మహారాష్ట్ర)జట్ల మధ్య పోటీ జరుగగా అజాద్ ముధోల్ జట్టు విజయాన్ని కైవసం చేసుకుంది.ఎంపర్ల్ గా సతీష్ మరియు రాము చేయడం జరిగింది. ఇంకా మూడు రోజులు జరిగే ఈ పోటీలలో పాల్గొనడానికి యువకులు సన్నద్ధం అవుతున్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మీడియా అధ్యక్షులు రాహుల్,



మీడియా ప్రతినిధులు దుర్గప్రసాద్, గంగారెడ్డి, విజయ్, చంద్రమని, భూమన్న, మనవెలుగు మరియు సుమన్ టీవీ ప్రతినిధి అష్ట దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు సందేశం..

## ఈ లఘు చిత్రం "ఛార్జింగ్ ఆటో

**నిర్మల్ (మన వెలుగు) జనవరి 14 :** నిర్మల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యువత పెడ దారిన పట్టకుండా, వివిధ రకమైన వ్యసనాలకు బానిస కాకుండా ఉండేందుకు ఒక లఘు చిత్రాన్ని చిత్రకరించమని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల తమ క్యాంప్ ఆఫీస్ లో లఘు చిత్ర దర్శకులు అష్ట దిగంబర్ ను కోరినట్టు ఒక ప్రకటనలో తెలియజేసారు. నిర్మల్ జిల్లాలో ఎంతో మంది కళాకారులు ఉన్నారని వారి ద్వారా ముఖ్యంగా బాసరా అర్జియుకేటి లో జరుగుతున్న ఆత్మహత్యల గురించి అదే విధంగా పక్క రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్న గంజాయిలాంటి మత్తు పదార్ధల ద్వారా యువత చెడిపోతున్న దుస్థితి గురించి యువతకు సందేశత్మక లఘు చిత్రం ద్వారా వారికి, వారి తల్లిదండ్రులకు చేరే విధంగా చిత్రీకరించాలని



ఆమె సూచించారు .ఈ సందర్భంగా డైరెక్టర్ అష్ట దిగంబర్ మాట్లాడుతూ నూతన కళాకారులకు కూడా అవకాశం కల్పిస్తామని ఇలాంటి సదవకాశాన్ని కొత్తగా వచ్చే కళాకారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ చిత్రానికి సంబందించిన స్క్రిప్ట్ తయారవుతుందని త్వరలో నూతన నటీనటుల కోసం అడిషన్స్ పెడతామని ఒక ప్రకటనలో తెలియజేసారు.

# ముగ్గులతో సంబరాలు జరుపుకున్న యువతులు

**ముధోల్ (మనవెలుగు) జనవరి 14 :** సంక్రాంతి పండగ సందర్భంగా పాఠశాలలకు, కాలేజీలకు సెలవులు ప్రభుత్వం ప్రకటించిన వేళ యువతులు తమ ఇళ్ల ముంగిల్లలో తమలో ఉన్న కళా నైపుణ్యాన్ని ముగ్గుల్లో వేసి చూపించిన ఘటన ముధోల్ మండల కేంద్రంలో జరిగింది. తమకు నచ్చిన రంగుల ముగ్గులతో కొందరు సందేశాన్ని ఇస్తే ఇంకొందరు సంక్రాంతి పార్వదినం గురుంచి ముగ్గు ద్వారా రాజ్యాంగం వర్ధిల్లాలి అని తెలియజేయడం జనులకు ఆలోచింపజేసింది. దీనిని మన వెలుగు దిన పత్రిక బృందం బంధించి అంతరించిపోతున్న కళలు, సాంప్రదాయాలను వెలికి తీయడం గమనార్హం.



# మెట్ పల్లిలో ఏసీబీ దాడులు..

### - ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్, రైటర్

**మెట్ పల్లి టౌన్ (మన వెలుగు) జనవరి 15 :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సబ్ రిజిస్ట్రార్ ఆసిఫోద్దిన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలుస్తోంది. మెట్ పల్లి పట్టణంలో సాయిరాం కాలనీ లోని 266 గజాల స్థలాన్ని మార్టిగేజ్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ పదివేలు డిమాండ్ చేయగా మొదటి విడతలో బుధవారం రూ. 5 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారు. బాధితుడు ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సుంకే విష్ణుగా



తెలిసింది. మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ అసిఫోద్దీన్, ఔట్ సోర్సింగ్ అటెండర్ బాణోతు రవి కుమార్, డాక్యుమెంట్ రైటర్ అసిస్టెంట్ ఆర్మూర్ రవిని అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ డీఎస్పీ వీవీ.రమణమూర్తి ఆధ్వర్యంలో ఈ దాడులకు జరిగాయి. అయితే మెట్ పల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగిన ఏసీబీ అధికారుల దాడులతో జిల్లాలోని అన్ని సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఏసీబీ దాడుల అంశం చర్చనీయాంశంగా మారింది.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# ఉత్తరప్రదేశ్‌లో యాత్రికుల బస్సు దగ్ధం

- ఈ నెల 1న బయలుదేరిన యాత్రికుల బస్సు
- బస్సులో 50 మంది యాత్రికులు
- బృందావన్ దర్శన సమయంలో ఘటన
- యాత్రికులను తరించేందుకు ఏర్పాట్లు





**ముధోల్ (మన వెలుగు) జనవరి 15 :** ఉత్తరప్రదేశ్‌లో ఘోర సంఘటన చోటు చేసుకున్నది. అక్కడ ఓ టూరిస్టు బస్సు దగ్ధమైంది. ఈ ఘటనలో నిర్మల్ జిల్లా కుభీర్ మండలం పల్సి గ్రామానికి చెందిన శీలం దుర్పతి అలియాస్ తిరపతి(72) సజీవ దహనమయ్యాడు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. భైంసా డివిజన్ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 50 మంది యాత్రికులతో టీఎస్ 12 యూఏ 6216 నెంబర్ గల టూరిస్టు బస్సు ఈ నెల 1వ తేదీన తీర్థయాత్రలకు బయలు దేరింది. వివిధ క్షేత్రాలను సందర్శిస్తూ మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌కు చేరుకుంది. సాయంత్రం బస్సులోని వారంతా బృందావన్ దర్శనానికి వెళ్లారు. దుర్పతి మాత్రం అనారోగ్యం కారణంగా బస్సులోనే ఉండి పోయాడు. యాత్రికులు దర్శనానికి వెళ్లిన కొద్దిసేపటికే బస్సుకు అనుకోకుండా మంటలు వ్యాపించాయి. ఒకేసారి మంటలు ఉధృతం కావడంతో బస్సులో ఉన్న దుర్పతి బయటికి రాలేకపోయాడు. బస్సుకు నలువైపాలా మంటలు కమ్ముకోవడంతో దుర్పతి సజీవదహనమయ్యాడు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలు ఆర్పివేసారు. అప్పటికే బస్సులో ఉన్న దుర్పతి తీవ్రమైన కాలినగాయాలతో మృతిచెంది కనిపించాడు.దర్శనానికి వెళ్లిన వారు తిరిగి వచ్చే సరికి అక్కడి పరిస్థితి చూసి కన్నీటి పర్యంతమయ్యారు. బస్సులో ఉన్న యాత్రికుల దుస్తులు, సామగ్రి, నగదు పూర్తిగా కాలిపోయాయి. కట్టుబట్టలతో మిగిలారు. బస్సుకు మంటలు అంటుకోవడానికి కారణం తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా బస్సు దగ్ధమై ఉండొచ్చని భావిస్తున్నారు. అక్కడి పోలీసులు యాత్రికులకు సహకారం అందించారు. వీరితోపాటు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు యాత్రికులకు కావాల్సిన ఏర్పాట్లు చేసారు. వారు ఉండడానికి బస ఏర్పాటు చేసారు. భోజనం అందించారు. బట్టలు సైతం ఇచ్చారు. వీరిని భైంసా రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ యాత్రికులను త్వరగా స్వగ్రామాలకు తరలించే చర్యలు చేపట్టారు. అక్కడి కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. వీలైనంత తొందరగా వారిని సురక్షితంగా పంపాలని కోరారు. కాగా దుర్పతి వెంట ఆయన భార్య ఎల్లవ్వ సైతం యాత్రకు వెళ్లారు. ఆమె క్షేమంగా ఉన్నారు. దుర్పతికి ఇద్దరు కుమారులు ఉన్నారు. దుర్పతి వ్యవసాయ కూలీగా పనిచేసేవాడు. ఈ సంఘటనతో పల్సి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.





# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

**ముధోల్ (మన వెలుగు) జనవరి 14 :** మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక గా పండుగలు నిలుస్తాయని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మంగళవారం భైంసా లోని నర్సింహా కల్యాణ మండపం లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నారులు, మహిళలు, మన సంస్కృతిని ప్రతిబింబిస్తూ ముగ్గులు వేయడం అభినందనీయమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. నారి శక్తి మహాశక్తి అని మహిళలను గౌరవించే సంస్కృతి మనదన్నారు. దక్షిణ భారతదేశంలో అతి పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని, దేశంలో అన్ని చోట్ల సంక్రాంతిని వివిధ రకాలుగా జరుపు కుంటారన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి డి. లక్ష్మి, ద్వితీయ బహుమతి భాగ్య శ్రీ, తృతీయ బహుమతిని అభినందన అందుకున్నారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహకంగా భగవద్గీత పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో హిందు ఉత్సవ సమితి అధ్యక్షులు పెండేపు కాశీనాథ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ దామోదర్ రెడ్డి, ప్రముఖ పూజారి బబ్రు మహారాజ్,బి. ఆర్. ఎస్. నాయకులు విలాస్ గాదేవార్, ఆర్ఎస్ఎస్ బాధ్యులు సరికొండ దామోదర్, కృష్ణ దాస్, డాక్టర్ నగేష్, వెంకట్ రెడ్డి, పురస్తు గోపాల్,జి.రాజేశ్వర్,వెంకటేష్, విరాట్ తదితరులు పాల్గొన్నారు.



# అవిసె గింజలు వీళ్లకు మంచిది కాదు..

శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఇందుకోసం పోషక విలువలున్న పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలి. అలాంటిది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే కొన్ని ఆహారాలను కూడా అందరూ తినకూడదట. కేవలం కొందరు మాత్రమే తినాలి. అలాంటివాటిలో అవిసె గింజలు కూడా ఉన్నాయి. ఒమేగా - 3 కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, ఇతర పోషకాలు తగినంత మొత్తంలో ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అదే సమయంలో, కొంతమంది వీటిని తినకుండా ఉండాలంటున్నారు ఆరోగ్య నిపుణులు.జీర్ణ సమస్యలు ఉన్నవారు అవిసె గింజలను తినకూడదు. దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం లేదా డయేరియా వంటి సమస్యలు పెరుగుతాయి. మీరు ఇప్పటికే బ్లడ్ థిన్నర్స్ తీసుకుంటుంటే, అవిసె గింజలను తినకుండా ఉండండి. దీన్ని తినడం వల్ల రక్తం పల్చగా మారుతుంది. తినడానికి ముందు వైద్యుడిని సంప్రదించండి. ఫ్లాక్స్ సీడ్స్ తిన్న తర్వాత కొంత మందికి అలర్జీ సమస్యలు మొదలవుతాయి. దీన్ని తీసుకోవడం వల్ల చర్మంపై దద్దుర్లు, దురదలు, వాపులు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడవచ్చు. అవిసె గింజలలో ఫైటోఈస్ట్రోజెన్లు ఉంటాయి. ఇవి హార్మోన్ స్థాయిలను ప్రభావితం చేస్తాయి. గర్భధారణ సమయంలో అవిసె గింజలను తినడానికి ముందు వైద్యుడిని సంప్రదించండి. ఆయుర్వేదం ప్రకారం, అవిసె గింజలు తినేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఇవి వేడిని కలిగిస్తాయి. శరీరంలోని పిత్త, కఫా మూలకాలలో అసమతుల్యతను కలిగిస్తాయి. అందువల్ల, పొడి, అకాల ముడతలు, పుండ్లు పడడం వంటి చర్మ సమస్యలు రాకుండా ఉండేందుకు మందులా వీటిని మితంగా తీసుకోవాలి. సీడ్ సైక్లింగ్ అని పిలువబడే ఈ అవిసె గింజలను అధికంగా తీసుకోవడం వల్ల హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుదుంది.




# భాదిత కుటుంబ సభ్యులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ముధోల్ (మన వెలుగు) జనవరి 15 :** తానూరులోని కళ్యాణి గ్రామంలో గణపతి పటేల్ తల్లి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలిసి, మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా, ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, మాజీ ఆత్మ చైర్మన్ పోతరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పిరజీ, ఆనందరావు పటేల్, దశరథ్ పటేల్, పిరజీ నాయక్, శ్యామ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కోసం వంతెన నిర్మాణానికి సహకరించండి

**ముధోల్ (మన వెలుగు) జనవరి 15 :** మండల కేంద్రమైన ముధోల్ నుండి పొలాలకు వెళ్లే ఖర్బాల దారిలో వంతెన లేక రైతులు పంటలకు సరైన సమయంలో ఎరువులు తీసుకెళ్లాలేక యంత్రాలతో పంట కొత చేయలేక కోసిన పంట ఇంటికి రవాణా చేయలేక నష్టపోతున్నామని రైతులు ఎమ్మెల్యే రామారావు పటేల్ కు విన్నవించారు. ముందుగా కనుమ పండుగ శుభాకాంక్షలు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో వాగులో ఎన్నో ప్రమాదాలు జరిగినాయి. పంట పోలలాకు వేల్లాలంటే వాగు దాటివెళ్లాల్సిందే కావున వంతెన నిర్మాణనానికి నిధులు మంజూరు చేయించాలని రైతులు కోరారు. ఎమ్మెల్యే స్పందించి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. రైతుల సమస్యలను యుద్ద ప్రాతిపదికన పరిష్కరించినందుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ- బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబెర్ దేవోజి భూమేష్, బీజేపీ నాయకులు తాటివార్ రమేష్, రైతులు, తదితరులు ఉన్నారు.



# కన్నుల పండువగా సంక్రాంతి సంబరాలు

**ముధోల్ (మన వెలుగు) జనవరి 15 :** ముధోల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో సంక్రాంతి నంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం ఉదయం మండల అన్ని గ్రామాలలో ప్రజలు, భక్తులు సమీప దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మహిళలు, యువతలు వారి ఇళ్ళ ముందు అందమైన రంగులతో ముగ్గులు వేశారు. అలాగే యువకులు, చిన్నారులు పతంగులను ఎగురవేస్తూ పండుగను నంతోషంగా జరుపుకుంటున్నారు. వివిధ రకాల పిండివంటలను తయారు చేశారు. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగరీత్యా స్థిరపడ్డ స్థానికులు పండుగను పురస్కరించుకొని గ్రామాలకు చేరుకున్నారు. పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి అంటేనే హరిదాసుల సందడి. సంక్రాంతి వచ్చిందంటే చాలు నెలరోజులు ముందే హరిదాసులు గ్రామాల్లో సందడి చేస్తారు. గ్రామాల్లోని ఆయా విధుల గుండా చక్కగా కాళ్లకు గజ్జలు కట్టుకుని చేతుల్లో చిడతలు పెట్టుకొని తలపై అక్షయపాత్ర ధరించి శ్రీరామ రామ అంటూ ప్రత్యేక పాటలు పాడుతూ గ్రామాల్లో వేకువజామనే సందడి చేశారు. దీంతో ప్రతి ఇంటింటికి తిరుగుతూ అక్షయ పాత్రలో కానుకలను చేపట్టి, నిజానికి సంక్రాంతి వచ్చింది అంటే ఆనందం హరిదాసుల ద్వారానే గ్రామీణ ప్రాంతాలు సందడిగా మారుతుంది.



# ఎండుద్రాక్షను పాలలో నానబెట్టి తింటే అద్భుత ప్రయోజనాలు..

ఇది ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇది మహిళల్లో బోలు ఎముకల వ్యాధికి కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షలు డైటరీ ఫైబర్, మంచి మూలం. ఇది గ్లూకోజ్ శోషణ చక్కెర స్పైక్‌లను సమర్థవంతంగా నెమ్మదిస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలో ముఖ్యమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పొడిబారడం, మొటిమలు, హైపర్పిగ్మెంటేషన్ వంటి అనేక చర్మ సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడతాయి. ఎండుద్రాక్షలో కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇది మహిళల్లో బోలు ఎముకల వ్యాధికి కూడా సహాయపడుతుంది. ఎండుద్రాక్షలు డైటరీ ఫైబర్, మంచి మూలం. ఇది గ్లూకోజ్ శోషణ చక్కెర స్పైక్‌లను సమర్థవంతంగా నెమ్మదిస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలో ముఖ్యమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పొడిబారడం, మొటిమలు, హైపర్పిగ్మెంటేషన్ వంటి అనేక చర్మ సమస్యలకు చికిత్స చేయడంలో సహాయపడతాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు నిండివున్న ఎండుద్రాక్షను పాలలో నానబెట్టి తీసుకోవటం వల్ల రెట్టింపు ప్రయోజనాలు ఉన్నాయి. ఎండుద్రాక్షను రాత్రంతా నానబెట్టడం వల్ల అవి మృదువుగా మారుతాయి. ఇది పేగులకు అంటుకునే చిన్న ముక్కలుగా విడదీయడానికి సహాయపడుతుంది. సరైన జీర్ణక్రియ, పేగులను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఎండుద్రాక్ష గుండె ఆరోగ్యానికి అద్భుతంగా పనిచేస్తుంది. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించగలవు. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల జీర్ణక్రియ, పోషకాల శోషణను పెంచే గట్ బ్యాక్టీరియా మెరుగుపడుతుంది. అధిక ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగి ఉన్న ఎండు ద్రాక్షలు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. అనారోగ్యకరమైన చిరుతిండి తినాలనే కోరికను తగ్గిస్తాయి. పాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు వంటి ముఖ్యమైన బహుళ-పోషకాలు ఇందులో పెద్ద పరిమాణంలో కనిపిస్తాయి. ఐరన్, కాపర్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఎండుద్రాక్షలో కనిపిస్తాయి. ఇవి మీ మొత్తం ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. ప్రతిరోజూ పాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను ఒక నెల పాటు తింటే మీ ఆరోగ్యంలో ఊహించని మార్పులను గమనిస్తారు. మలబద్ధకంతో బాధపడుతున్నవారు ఒక నెల పాటు పాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను తినటం మంచిది.

